జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 20 జూన్ 2026 పేజీలు : 14


2 లో..

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### నీట్ యుజీ- 2026 రీ ఎగ్జామినేషన్‌ను

# పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జూన్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఈనెల 21న నిర్వహించనున్న నీట్ యుజీ- 2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "నీట్ -2026 "రీ ఎగ్జామినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశాల...మిగతా 2లో





## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

చిట్యాలలో వనమహోత్సవం, మరియు రూ.20 లక్షల వ్యయంతో అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణంకు శంకుస్థాపన

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

4



## కష్టపడి చదివి విజేతలుగా ఎదగాలి

2





## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

2

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**మోత్కూరు, జూన్ 19 (ప్రజా జ్యోతి):**

పాటిమట్ల గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల అడ్మిషన్ల కోసం ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా విద్యార్థుల్ని చేర్పించాలనే దృఢ సంకల్పంతో శుక్రవారం గ్రామంలో "గ్రామసభ" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బండ రమా విజయ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా కలిసి ప్రైవేటు పాఠశాలల వాహనాలను నిలిపి వేయాలని తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కలిగించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపేలాగా ప్రోత్సహించాలని తీర్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం, స్కోప్ సంస్థ కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య, రాచకొండ బాలరాజు, రాములు, అంగన్వాడీ టీచర్ పుష్పలత, ఆశా వర్కర్ రేణుక, వి బి కే మానస, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, మాజీ సర్పంచ్ రచ్చ సంజీవరెడ్డి, బండి రవి, వార్డు మెంబర్లు, యాదయ్య, బండారి ప్రవీన్, పాండమ్మ, మహిళలు ఎల్లమ్మ, లక్ష్మి, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, సిహెచ్ యాదయ్య (పిడి), గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి విజేతలుగా ఎదగాలి

**- చెర్రీ ఫౌండేషన్ అధ్యక్షుడు చేరిపల్లి అశ్విన్**

**శ్రీ సరస్వతి శిశు మందిర్లో 1500 నోటు పుస్తకాలను అందజేత**

**మిర్యాలగూడ,జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులు ఇష్టంతో చదువుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని అవాంతరాలు ఎన్ని ఎదురైనా వాటిని ఇష్టంగా భరించి విజేతలుగా ఎదగాలని చెర్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు చెరిపల్లి అశ్విన్ తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలోచదువుకుంటున్న 200 మంది విద్యార్థులకు రూ. 80 వేలు విలువ చేసే 15 వందల నోటు పుస్తకాలను ఉచితంగా అందించి మాట్లాడారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఉన్నతమైన ఆశయాలు కల పౌరులుగా తీర్చిదిద్దే సరస్వతీ శిశు మందిరాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే గట్టుప్పల్. కంది పాఠశాలలకు సైతం సుమారు 4వేల నోటు పుస్తకాలను అందించామన్నారు. ప్రతి ఏడాది తమ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలతో పాటు సరస్వతి శిశు మందిరాలను సైతం అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు చేయూతనిస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చెర్రీ ఫౌండేషన్ సభ్యులు నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

నూతనకల్.. జూన్ 19 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని శుక్రవారం ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచులు గూగుల్ కృష్ణ నాయక్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ గుగులోత్ శీను లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక న్యాయం యువత రైతుల సంక్షేమ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడని రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో నకిరకంటి వెంకన్న పసుల అశోక్ యాదవ్ పాల్వాయి నాగరాజు బొడ్డుపల్లి అంజయ్య లింగాల రామచంద్రయ్య బోల్క సైదులు బంటు బద్రి ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి చురు కంటి చంద్రారెడ్డి మధు శ్రీనాథ్ నాగలింగం కొరివి గంగయ్య మూడు మోహన్ నాయక్ కా రింగుల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీట్ యూజీ- 2026 రీ ఎగ్జామినేషన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

మేరకు నీట్ (యుజి)– 2026 రీ ఎగ్జామినేషన్ ను ఈనెల 21 న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గతంలో నిర్వహించిన నీట్ తో పోలిస్తే ఈ విడత నిర్వహించనున్న నీట్ పరీక్షలో వచ్చిన మార్పులు తెలియజేస్తూ అభ్యర్థులకు ఈ విడత 15 నిమిషాలు అదనపు సమయం ఇచ్చారని, అలాగే దివ్యాంగులకు 65 నిమిషాలు అదనపు టైము ఇవ్వబడుతుందని (అనగా 6.20 వరకు) తెలిపారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా అన్ని సెంటర్లకు సిఆర్పిఎఫ్ బలగాలను కేటాయించారు. నల్గొండకు 15 మందిని ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ప్రతి కేంద్రం పైన ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇదివరకే నీట్ కు సంబంధించిన మెటీరియల్ అంతటిని ఆయా కేంద్రాలకు చేరుకునే విధంగా జిల్లాకు రావడం జరిగింది. సంబంధిత తహసిల్దారులు ముఖ్యంగా నల్గొండ, నార్కెట్ పల్లి తహసిల్దార్లు ఆయా కేంద్రాలకు కేటాయించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముందుగానే కేంద్రాలను సందర్శించి పరీక్ష రోజున పరీక్ష కేంద్రం లో బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరీక్ష రోజున నల్గొండ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలి. ఆర్టీసీ ద్వారా పరీక్ష కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయాలి. ఈ విషయాన్ని ముందుగానే అభ్యర్థులందరికీ తెలిసేలా చేయాలి. ముఖ్యంగా ఈ విడత నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి చార్జీలు లేకుండా ప్రభుత్వం బస్సు



కేటాయించగా, మొత్తం 7 కేంద్రాలు ఉండగా, కేంద్రానికి ఇద్దరు చొప్పున నియమించడం జరిగింది. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేస్తూ... అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లి వారి హాల్ టికెట్ నెంబర్ అన్ని వివరాలు చూసుకోవాలి. తిరిగి నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కొత్త అడ్మిట్ కార్డు ను డౌన్లోడ్ చేసుకోవాలి. అడ్మిట్ కార్డు తో పాటు, పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. పాత అడ్మిట్ కార్డు చెల్లదు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తడిచిపోకుండా పారదర్శకంగా కనిపించే కవర్లో పెట్టుకుని రావాలి.

అధికారులకు సూచనలు. పరీక్ష నిర్వహించే 21వ తేదీ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలి. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి. అలాగే ప్రతి కేంద్రం వద్ద తనిఖీ జాగ్రత్తగా నిర్వహించాలి. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సీసీ కెమెరాలు, జామర్లు అన్ని ఏర్పాట్లను ముందే చేయాలి. నల్గొండ జిల్లాలో 7 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది. 4 రూట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరూట్ కు సెక్టోరియల్ మెజిస్ట్రేట్ కూడా ఉంటారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహణలో ఉన్న సీరియస్ ను దృష్టిలో సౌకర్యాన్ని కల్పించనుంది. అయితే అభ్యర్థితో పాటు, వచ్చే తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు చార్జీలు యధావిధిగా చెల్లించవలసి ఉంటుంది. ఆర్టీసీ ద్వారా బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీవో ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్లేలా ఆటోలు కూడా ఏర్పాటు చేయాలి. డిపో మేనేజర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అభ్యర్థితో పాటు, పరీక్ష కేంద్రంలోకి ఎవరిని అనుమతించకూడదు. తల్లిదండ్రులకు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు. మధ్యాహ్నం 1:30 తర్వాత ఎట్టి పరిస్థితులలో పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించడం జరగదు. పరీక్ష కేంద్రం వెలుపల అభ్యర్థులు పాటించవలసిన సూచనలపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్ ప్రతికేంద్రంలో ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తక్షణమే తెలియజేయాలి. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ దశరథ్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుసింధర్ రావు, నీట్ ఎగ్జామినేషన్ కన్వీనర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డిఎస్పి శివరామిరెడ్డి, సంబంధిత అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు



# ఫోటోగ్రాఫర్లు కుటుంబభరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ టౌన్, జూన్ 19(ప్రజా జ్యోతి):**

కోదాడ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యుడు, కాపుగల్లుకు చెందిన గుగ్గిళ్ళ కరుణాకర్ 9 నెలల క్రితం మరణించారు. ఆయన తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన 'కుటుంబ భరోసా' పథకంలో సభ్యుడిగా ఉన్నారు. ఈ పథకం ద్వారా లభించిన రూ. 1,60,000 ఆర్థిక సహాయం చెక్కును సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కుకుంట్ల లాలు చేతుల మీదుగా ఆదివారం కోదాడ పట్టణంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాలు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే అసోసియేషన్ ఈ కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ తప్పనిసరిగా ఈ పథకంలో చేరి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లాలు, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి లక్ష్మణ్, కోదాడ అధ్యక్షులు వర్మ, మరికంటి లక్ష్మణ్, జెమినీ నరేష్, మీడియా కోఆర్డినేటర్ నగేష్, వనం సప్తగిరి, వత్సవాయి ఉపేందర్, వనం ప్రభాకర్, నరేష్, తమ్మర కోటేశ్వరరావు,శ్రీశ్రీ శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 19, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాల కోసం దేవాలయాన్ని ముస్తాబు చేశారు. ధ్వజస్తంభాన్ని నూతనంగా నెలకొల్పారు. ఈ కళ్యాణోత్సవంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు. చలమల్ల కృష్ణారెడ్డి కళ్యాణోత్సవాల కోసం 100000 రూపాయలను దేవాలయానికి విరాళంగా అందజేశారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కళ్యాణోత్సవ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు నిమ్మల నాగేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉప్పరగొని యాదయ్య, వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్ ముదిరాజ్, చింతల శైలజ సత్యనారాయణ ముదిరాజ్, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్, మాజీ సర్పంచ్ కొంరెడ్డి నరసింహ, కాంగ్రెస్ నేతలు రాసమల్ల యాదయ్య, చిలివేలు నరసింహ, ఎండి అక్బర్ అలీ, చక్క నరసింహ, మైలారం రాములు, మీనుగు గోపాల్, అంతటి స్వామి, బిట్టు సత్యనారాయణ, చాపల నరసింహ, రామోజీ శ్రీహరి చారి, ఎల్లంకి నరేష్, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్ , తో పాటు వివిధ పార్టీల నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# గ్రంథాలయానికి టివి, ప్యూరిఫైయిడ్ వాటర్ బహుకరణ

**మునగాల జూన్19 ప్రజా జ్యోతి**

నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తీసుకరావాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి వీరారెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని గ్రంథాలయంలో గ్రామానికి చెందిన తనతాత ఉప్పుల హనుమారెడ్డి, తండ్రి ఉప్పుల నర్సిరెడ్డి ల జ్ఞాపకార్థం ఎన్ఆర్ఐ ఉప్పుల లక్ష్మి నారాయణరెడ్డి రూ. 50వేల రూపాయల విలువ గల టివి, ప్యూరిఫైయిడ్ వాటర్ ను తన అన్న ఉప్పుల యాదగిరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయలనే గాక, దాతల ద్వారా గ్రంథాలయాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ




కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బోళ్ల ప్రతాపరెడ్డి, దొంతిరెడ్డి మోహన్ రెడ్డి, నాగుల్ పాషా, ఏనుగుల రమేష్, శంకర్రావు, రెడ్డిమళ్ల నాగరాజు, కలాం, దస్తగిరి పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లిలో వనమహోత్సవం

## - మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి, జూన్ 19 ( ప్రజా జ్యోతి): వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎస్పై పందిరి విష్ణు మూర్తి, గోపలాయపల్లి సర్పంచ్ జయసుధ, ముత్యాలు, వడ్డే భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డిపల్లిలో 'బడిబాట' విజయవంతం

**-ఎనిమిది చేతుల 'అష్టహస్తాల' వినూత్న ప్రదర్శన**

**ఆకట్టుకున్న ఉపాధ్యాయుడు లెంకలపల్లి వెంకటేశ్వర్లు**

**తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి**

**రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నర్సింహ**

**మర్రిగూడ, జూన్ 19 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అత్యంత వినూత్నంగా నిర్వహించబడింది. పాఠశాల ఉపాధ్యాయుడు లెంకలపల్లి వెంకటేశ్వర్లు ఆలోచనల నుంచి పుట్టిన ఒక వినూత్న ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ బడులలో లభించే సదుపాయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఆయన చేసిన ప్రయత్నం అందరి ప్రశంసలు అందుకుంది.

ఆకట్టుకున్న 'అష్టహస్తాల' వినూత్న ప్రచారం

ప్రభుత్వ పాఠశాలల వైభవాన్ని చాటిచెప్పేందుకు ఉపాధ్యాయుడు లెంకలపల్లి వెంకటేశ్వర్లు ఎనిమిది చేతులతో కూడిన ఒక ప్రత్యేక విద్యా స్వరూప సెట్టింగ్‌ను స్వయంగా రూపొందించారు. ఒక్కో చేతిలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలను ప్రదర్శించారు. ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, అందమైన యూనిఫామ్స్, కంప్యూటర్ విద్య, పౌష్టికాహారంలో భాగంగా ఉడికించిన గుడ్డు, రాగిజావ, రుచికరమైన ఉదయపు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే స్టడీ కిట్ వంటి ఎనిమిది రకాల అద్భుత ప్రయోజనాలను ఈ సెట్టింగ్ ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ తరహా వినూత్న ప్రచారం తల్లిదండ్రులను, స్థానికులను విశేషంగా ఆకర్షించింది.

ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్య

నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను, అత్యుత్తమ వసతులను అందిస్తున్నాయని రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహ కొనియాడారు. గ్రామంలోని విద్యార్థులెవరూ ప్రైవేట్ బడులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని, మన ఊరి బడిలోనే చేరి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులతో పోటీ పడుతూ సర్కారు బడి పిల్లలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవడం గర్వకారణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, గతంలో కొన్ని కారణాల వల్ల నిలిపివేసిన 6, 7 తరగతులను మరలా ఈ విద్యా సంవత్సరం 2026 నుంచే పాఠశాలలో పునఃప్రారంభించి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తమ పిల్లలను విధిగా 1 నుండి 7వ తరగతి వరకు రాంరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి, ఉచిత ఉన్నత విద్యా ప్రమాణాలను పొందాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ వీధుల్లో విద్యార్థుల నినాదాలు, ప్లకార్డుల ప్రదర్శనతో బడిబాట ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహతో పాటు ఉపసర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, ఉపాధ్యాయులు మాస బాలరాజు, రేణుక, కృష్ణ, నాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేశారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



## చిట్యాలలో వనమహోత్సవం, మరియు రూ.20 లక్షల వ్యయంతో అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణంకు శంకుస్థాపన

### ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల జులై 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాలలో వనమహోత్సవం, మరియు రూ.20 లక్షల వ్యయంతో అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణంకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, వనమహోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టారు మరియు పట్టణంలో పారిశుద్ధ్య మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నూతన అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణంకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ప్రజలకు సూచించారు. "భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే పచ్చదనం పెంపు అత్యంత అవసరం. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలి" అని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. మొక్కలు నాటిన అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, పారిశుద్ధ్యం మరియు పచ్చదనం పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. "ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. చిట్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిద్దేందుకు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి" అని వీరేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెపైన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బలి సందీప రామ్ రెడ్డి, దేశపాక లత రాజేష్, గాలి యాదమ్మ లింగయ్య, కో ఆప్షన్ సభ్యులు పాటి అరుణ మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య, ఇమ్రాన్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగుల పంపిణీ



**మునగాల జూన్ 19 ప్రజా జ్యోతి**

మునగాల మండలంలోని బరాఖత్ గూడెం ఎంపీపిఎస్ (శ్రీనివాసనగర్ )పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందించడం ఆశాజ్యోతి ఫౌండేషన్ సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. భిక్షం, విక్రమ్ రెడ్డి, మేకల మధుబాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అందించిన విద్యా సామగ్రిని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు.

## మల్లపురాజుపల్లిలో బడిబాట కార్యక్రమం

**నాంపల్లి, జూన్,19(ప్రజా జ్యోతి):**

ఆచార్య జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా



మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంటిపల్లి మణిమాల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పిస్తే కుటుంబాలకు ఇంటి మరియు నల్లా పన్ను తామే భరిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### వేతనాల పెంపు కోసం "మున్సిపల్ కార్మికుల దీక్ష"

**భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి)**



మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో వేతనాల పెంపు కోసం మున్సిపల్ కార్మికులు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, పెట్రోల్, వంటగ్యాస్, కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత వేతనాలతో కార్మిక కుటుంబాలు జీవనం సాగించడం కష్టంగా మారిందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వెంటనే వేతనాలు పెంచడంతో పాటు కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి, కార్మికులు ముత్తమ్మ, శంకర్, శారద, చంద్రకళ, జంగయ్య, బుచయ్య, గిరి, శేఖర్, నాగమ్మ, నిర్మల, కృష్ణవేణి, సబిత, రాజు, సత్తయ్య, నరసింహ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుతో నా పోరాటాన్ని ఆపలేరు.

## నాగరాజు రాథోడ్ కల్మెట్ తాండ ఉపసర్పంచ్




**పాలకవీడు, జూన్ 19(ప్రజా జ్యోతి ):**

పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా వద్ద జరుగుతున్న అక్రమ వసూలు దౌర్జన్యాలు, అన్యాయంగా భక్తుల మీద దాడి చేయడం, అధికారికంగా కాంట్రాక్టు లేని పక్షంలో భక్తుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న దళారుల, గుత్తేదారుల ప్రమేయం లేకుండా చెయ్యాలనే ఉద్దేశంతో జాన్పాడుదర్గా ఉప సర్పంచ్ నాగరాజు రాథోడ్ చేపడుతున్న ధర్మ పోరాటంలో అక్రమ అరెస్టులు, ప్రివెంటివ్ అరెస్టు చేసి నా పోరాటాన్ని ఆపలేరు. నేను చట్టం ప్రకారమే దర్గా ఇన్స్పెక్టర్ కి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి, వక్ఫ్ బోర్డు చైర్మన్ కి మరియు సీఈవో కి రాతపూర్వకంగా దరఖాస్తు చేయడం జరిగింది. అయినా వర్ఫ్ బోర్డ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అక్కడ అధికారికంగా టెండర్ ప్రక్రియ, అధికారికంగా రేట్ల పట్టికను ఏర్పాటు చేయాలని జాన్పాడుదర్గా ఉప సర్పంచ్ నాగరాజు రాథోడ్ డిమాండ్ చేస్తా ఉన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ అవగాహన కార్యక్రమం

**పాలకవీడు, జూన్ 19(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు తాశీల్దార్ వాజీద్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) అందులో భాగంగా పాలకవీడు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లకు శుక్రవారం పాలకవీడు మండలం లోని గుడుగుంట్లపాలెం గ్రామం రైతు వేదిక లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు, అభ్యంతరాల స్వీకరణ, దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అధికారులు వివరించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు.

బూత్ స్థాయిలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అధికారులు తెలియజేశారు. ఓటర్ల వివరాల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీనయ్య ,సీనియర్ అసిస్టెంట్ సైదులు,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు,జీపీ ఓ లు, బిఎల్ఓ లు, సూపర్ వేజర్ లు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు హాజరయ్యారు.



# కొనుగోలు కేంద్రాలలోనే మరో లక్ష బస్తాల ధాన్యం...!

## అగమ్యగోచరంలో సంస్థాన్ నారాయణపూర్ మండల రైతులు

## ఇప్పటికే 4.50 లక్షల బస్తాల ధాన్యం సేకరణ

## మరో నెల రోజుల వరకు కొనుగోలు జరిగే అవకాశాలు

## వానాకాలం వచ్చినా ధాన్యం కొనుగోలు పూర్తికాని దుస్థితి



**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 19, (ప్రజాజ్యోతి) : పంటలు కోతలు కోసి కల్లాలలో పెట్టిన ధాన్యం రెండున్నర నెలలు కావస్తున్నా పూర్తి స్థాయిలో కొనుగోలు జరగకపోవడంతో రైతన్నలు అగమ్య గోచరంలో కొట్టుమిట్టాడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన ధాన్యం కొనుగోలు పూర్తి కాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు దిగాలు చెందుతున్నారు. మళ్లీ పంటలు వేసే సమయం ఆసన్నం కావడం మరోవైపు పండించిన పంటలు అమ్ముకోలేక పోవడం రైతులకు తీరని



నిరాశగా మారింది. అధిక పంటల దిగుబడి రావడం ఒక ఎత్తు అయితే నత్త నడకన ధాన్యం కొనుగోలు సాగడం రైతులకు నష్టదాయకంగా మారింది. తూకాలు వేసిన ధాన్యాన్ని మిల్లర్లు రకరకాల కొర్రీలతో దిగుమతి చేయకపోవడం రైతులకు శాపంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు కల్లాలలోనే ధాన్యం కుప్పలు తడిసిపోయి మొలకలుగా మారుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో గత రెండున్నర నెలలుగా రైతన్నలు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి కల్లాలలో పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని రెండు సింగిల్విండోల ద్వారా 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 4.50 లక్షల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కానీ కొనుగోలు కేంద్రాలలో మరో లక్ష బస్తాల వరకు ధాన్యం నిరీక్షిస్తున్నది. ఈ ధాన్యాన్ని తూకం వేయడానికి మరో నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్టుగా రైతన్నలు వాపోతున్నారు. వానాకాలం వచ్చి మళ్లీ పంటలు వేసే సమయం ప్రారంభమైనా ప్రభుత్వం ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేకపోయిందని రైతులు విమర్శిస్తున్నారు. మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతులు చేసుకోకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. ఈ మండలంలోని ధాన్యాన్ని వరంగల్ ఖమ్మం సూర్యాపేట తదితర జిల్లాలకు తరలించి దిగుమతులు చేస్తుండడంతో ధాన్యం సేకరణ ఆలస్యం అవుతున్నాయి. రైతన్నలు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి నెలల తరబడి కల్లాలలో వేచి చూస్తుండడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని నిర్వాహకులను వేడుకోవడం తప్ప చేసేది లేక దిగాలు పడుతున్నారు. వర్షాలు వచ్చి దాన్యం కల్లాలలో తడిసిపోతుందని, కొంత ధాన్యం మొలకలు ఎత్తడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇతర జిల్లాలకు ధాన్యాన్ని పంపించినా రైస్ మిల్లు యజమానులు త్వరగా దిగుమతులు చేసుకోకపోవడం, ఎక్కువ తరుగు తీయడం వల్ల కొనుగోలు ఆలస్యం అవుతున్నాయని సింగిల్ విండో నిర్వాహకులు వివరిస్తున్నారు. ఈ మండలంలోని ధాన్యాన్ని ఖమ్మం వరంగల్ సూర్యాపేట జిల్లాలకు పంపిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో మండల వ్యాప్తంగా అధిక ధాన్యం ఉత్పత్తి జరిగిందని, దీనికి తోడు రైస్ మిల్లు యజమానులు, లారీల యజమానులు సహకరించకపోవడం వల్లనే ఆలస్యం అవుతుందని తెలిపారు. మండలంలోని సంస్థాన్ నారాయణపురం సింగిల్ విండో పరిధిలో 3.10 పదివేల బస్తాలు, గుజ్జ సింగిల్ విండోల పరిధిలో 1.50 వేల బస్తాల ధాన్యాన్ని సేకరించారు. రెండు సింగిల్ విండోల పరిధిలో మరో లక్ష బస్తాల ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాలలోనే ఎదురుచూస్తున్నాయి.

### దిగుమతులు ఆలస్యం అవుతున్నాయి

### గుజ్జ చైర్మన్ యాదవ రెడ్డి



కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడానికి రైస్ మిల్లర్ల యాజమాన్యాలు దిగుమతులు త్వరగా చేయకపోవడం వల్ల ధాన్యం సేకరణ ఆలస్యం అవుతున్నదని గుజ్జ సింగిల్ విండో చైర్మన్ మైలా యాదవ రెడ్డి వివరించారు. పంటలు దిగుబడి ఎక్కువ కావడం కూడా ధాన్యం సేకరణ ఆలస్యానికి కొంత కారణం అయిందన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సేకరణ ఆలస్యం..

### టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ



ప్రభుత్వం ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని అందువల్లనే మూడు నెలల దాటిన ధాన్యం సేకరణ పూర్తి చేయలేకపోయిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ విమర్శించారు. వెంట వెంటనే ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించాల్సి ఉండగా ప్రభుత్వం మాటలకే పరిమితం అయిందని చేతలకు దూరంగా ఉందని ఆరోపించారు. వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# నాణ్యతలేని సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### టిఆర్ఎస్ నాయకుల డిమాండ్

### కొట్టుకుపోయిన డ్రైన్ల పరిశీలన

**మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో ఇటీవల చేపట్టిన నాణ్యతలేని సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు,48 వార్డులలో ఇటీవల నిర్మించగా,తేలికపాటి వర్షానికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పద్మ శెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం తదితరుల ఆధ్వర్యంలో పరిశీలించారు. రవీంద్ర నగర్ లో సుమారు 30 లక్షల వ్యయంతో, 48వ వార్డులో 16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం పనులు కొద్ది రోజులకే తేలికపాటి వర్షానికి కొట్టుకుపోవడం నాణ్యతలేని పనులకు నిదర్శనం అన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా జరిగిందన్నారు. నిర్మాణాలను కనీస నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, ఇసుక, సిమెంటు, వాడకుండా డస్ట్ తో నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. నాణ్యతలేని నిర్మాణాల కారణంగా మున్సిపాలిటీకి నష్టం వాటిల్లడమే కాకుండా, ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఎదురయ్యాయి అన్నారు. నాణ్యతలేని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ రద్దు చేయాలని కోరారు . పనులపై విజిలెన్స్ విచారణకు సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు.





ఇకనైనా పనులు సక్రమంగా చేపట్టకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, రైతుల సంక్షేమం పోరాటం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని, రాహుల్ గాంధీని ప్రధాని ని చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, మహబూబ్ అలీ, ధీరవత్ స్కైలాబ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, బసవయ్య గౌడ్, కాంతారెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఐదు రోజుల బంద్‌కు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల పిలుపు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి)**

మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఐదు రోజుల పాటు సంపూర్ణ బంద్ నిర్వహిస్తున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ బంద్ సందర్భంగా ప్రైవేట్ ఎలక్ట్రికల్ సేవలు అందుబాటులో ఉండవని, మండల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడు రాసూరి సత్యనారాయణ మాట్లాడుతూ, బంద్ విజయవంతానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏర్వ విఘ్నేశ్వర్, సహాయ కార్యదర్శి ఆనందాసు బాలకృష్ణ, కోశాధికారి తంతరపల్లి వినోద్ గౌడ్ సభ్యులు వనం నరసింహ, వర్కల దత్తు, బళ్లారి భిక్షపతి, పెండెం రామకృష్ణ, సురేష్, అబ్బాస్, మహేష్, పాల్గొన్నారు.

# పోచంపల్లి బస్సు సర్వీసుల పెంపునకు ఆర్టీసీ ఎండీకి వినతి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డిని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి పరిధిలో అదనపు బస్సులు కేటాయించాలని కోరారు. ముఖ్యంగా బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఉప్పల్--బీబీనగర్--పోచంపల్లి, యాదగిరిగుట్ట--బీబీనగర్--పోచంపల్లి, దీలుసుఖ్ నగర్ - పోచంపల్లి మార్గాల్లో బస్సు సర్వీసులను పెంచాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆర్టీసీ ఎండీ సానుకూలంగా స్పందిస్తూ, ఒకటి రెండు రోజుల్లో పోచంపల్లి బస్సు సర్వీసులను పునరుద్ధరించి, అవసరమైన చోట అదనపు బస్సులు నడిపే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, జూన్ 20, ప్రజా జ్యోతి:**

చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణలో భాగంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని నడిగూడెం విద్యుత్ శాఖ ఏఈ గణేష్ తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో నడిగూడెం టౌన్ ఫీడర్ పరిధిలో ఉదయం 8:00గంటలకు 12:00 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగనున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

# గ్రామానికి మళ్లీ బస్సు.. ఆర్టీసీ అధికారుల హామీ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి):**

మండలంలోని ఇంద్రియాల గ్రామానికి గత 50 సంవత్సరాలుగా నడుస్తున్న దిల్‌సుఖ్‌నగర్ డిపో బస్సు సేవలు నిలిచిపోవడంతో, గ్రామ ప్రతినిధులు శుక్రవారం డిపో అధికారులను కలిసి బస్సు సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిపో డివిజనల్ మేనేజర్ కవిత, డిపో మేనేజర్ సమతలను కలిసి వినతిపత్రం అందజేయగా, వారు సానుకూలంగా స్పందించి ఇంద్రియాల గ్రామానికి యథావిధిగా బస్సు సేవలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, ఉప సర్పంచ్ రివెల్లీ అశోక్, గ్రామ పెద్దలు పెద్దిరెడ్డి యాదగిరి, బీమాగోని శ్రీకాంత్, వార్డు సభ్యుడు కుమ్మరి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లా ఫోరం అధ్యక్షుడిగాచిత్తలూరి సోమనారాయణ

## నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూరు జూన్ 19(ప్రజాజ్యోతి)**

అడ్డగూడూర్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గా ఎన్నుకోబడిన చిర్రగూడూర్ గ్రామ సర్పంచ్ చిత్తలురి సోమనారాయణకు నియామకాపత్రం అందచేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చిర్రగూడూరు గ్రామ సర్పంచ్ చిత్తలూరి సోమనారాయణ మాట్లాడుతూ నన్ను సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అడ్డగూడూరు మండలం సర్పంచుల అందరికీ కృతజ్ఞతలు తెలియజే స్తూ ముందుగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ నామీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని



అందరినీ కలుపుకొని సమన్వయంగా ఉంటానని చెప్పారు ఈ కార్యక్రమం పాల్గొన్న వారు అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జోజి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుచిత్తలూరి రవి మందుల సోమయ్య కూటికంటిరమేష్ కుంభ గోపాలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల రవాణా కోసం ఆటో ఏర్పాటు చేసిన మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వడ్డే వెంకన్న

## - దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం.. రవాణా ఖర్చుల కోసం రూ.20 వేల విరాళం

**నాగారం జూన్ 19 ప్రజా జ్యోతి.**

విద్యార్థుల విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారిన దశాబ్దాల నాటి రవాణా సమస్యకు మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న పరిష్కారం చూపారు.గ్రామంలోని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వారి కోసం ప్రత్యేకంగా ఆటో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.మాచిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉండటంతో, హైస్కూల్ చదివే విద్యార్థులు సమీపంలోని ఈటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో విద్యార్థులు ప్రతిరోజూ సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లి, నాలుగు కిలోమీటర్లు తిరిగి వస్తూ మొత్తం ఎనిమిది కిలోమీటర్ల దూరం నడవాల్సి వచ్చేది.విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ



సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న, విద్యార్థుల రవాణా కోసం ఆటోను ఏర్పాటు చేయడంతో పాటు, రవాణా ఖర్చుల నిమిత్తం రూ.20 వేల విరాళాన్ని అందించారు.దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ వడ్డే వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి ఇక్కట్లు తొలగించాలి...! -ఎమ్మెల్యే బిఎల్ఆర్

## వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సమీక్ష సమావేశం

**మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మిర్యాలగూడ పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, విద్యుత్ శాఖ, వాటర్ సప్లై శాఖ, పోలీస్ శాఖ, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, డ్రైనేజీ కాలువలు, చెత్త నిల్వ ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, వైర్ల పరిస్థితిని ముందుగానే పరిశీలించి అవసరమైనమరమ్మతులు చేపట్టాలని సూచించారు.ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వాటర్ సప్లై శాఖ అధికారులు పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, పైపులైన్ల లీకేజీలు, నీటి కాలుష్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ముఖ్య కూడళ్ల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

వర్షాకాలంలో కూరగాయల మార్కెట్, రైతు మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు నిరంతరంనిర్వహించాలని ఆదేశించారు.వర్షాల వలన అనేక వైరల్ వ్యాధులతో నిత్యం అనేకమంది పేద కుటుంబాలకు చెందిన ప్రజలు ప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి వస్తూ ఉంటారు.. కావున వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎప్పటికప్పుడు అక్కడ వేస్టేజ్ తీసేసేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణను కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.పట్టణంలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అలాగే మినీ ట్యాంక్ బండ్, చిన్న చెరువు కట్ట నిర్మాణం, ఫ్లైఓవర్ సుందరీకరణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల భద్రత,



ఆరోగ్యం, సౌకర్యాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాఅధికారులు అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , మున్సిపల్ శ్రీజ రెడ్డి , వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి పెద్దపీట:సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి

**గుడిపల్లి, జూన్ 19,(ప్రజాజ్యోతి):**

గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ–ప్రైమరీ విద్యను బలోపేతం చేసే దిశగా ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను గ్రామ సర్పంచ్ కుర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్యేనని, గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన






పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా మెరుగైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆటపాటలతో కూడిన బోధన అందుబాటులో ఉందని సర్పంచ్ కుర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య గారు మాట్లాడుతూ, చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించేందుకు ప్రీ–ప్రైమరీ విద్య ఎంతో కీలకమని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి గారు కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, మరింత అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పలువురు అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారుల నూతన కమిటీ సభ్యులు ఎన్నిక

జిల్లా,మండల కమిటీల నూతన నియామకాలు

ఫోరం నూతన నియామక పత్రాల అందజేత



**నాగార్జునసాగర్ జూన్ 19 ప్రజా జ్యోతి**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీలో శుక్రవారం నల్గొండ జిల్లాలో పలు కీలక నియామకాలను చేపట్టింది ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ హోదాల వారీగా నూతన బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. నల్గొండ జిల్లా సలహాదారుడు గా చెంగలి జంగయ్య,పెద్దవూర మండల అధ్యక్షుడు గా చెరుకుపల్లి శ్రీనివాస్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి గా ఉరే శ్రీనివాస్,నాగార్జునసాగర్ టౌన్ అధ్యక్షుడు గా మంగళగిరి వెంకోజి, లకు ఈ నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం సభ్యులు సిరికొండ మధు,నాగార్జున సాగర్ నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ సభావత్ చంద్రమౌళి నాయక్ చేతుల మీదుగా నూతన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అనంతరం మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం,ఆత్మగౌరవం కొరకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించే ఏ కార్యక్రమానికైనా తామంతా ముందు వరుసలో ఉండి విజయవంతం చేస్తాం.ఈ సందర్భంగా తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర చైర్మన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు,స్థానిక ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బీఎల్‌వోలకు ఆర్డీవో పి. పద్మప్రియ దిశానిర్దేశం

మల్లేపల్లి, జూన్ 19,(ప్రజాజ్యోతి):

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవరకొండ ఆర్డీవో పి. పద్మప్రియ కోరారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని బీఎల్‌వోలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్ఐఆర్‌కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో పి. పద్మప్రియ మాట్లాడుతూ, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో కీలకమని, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడంతో పాటు జాబితాల్లో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా కార్యక్రమాన్ని చేపట్టాల్సిన బాధ్యత బీఎల్‌వోలపై ఉందన్నారు. వచ్చే నెలలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసే విధానంపై బీఎల్‌వోలకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాల్లో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల తహసీల్దార్ మన్నె నరేందర్, ఎన్నికల డీటీ ప్రశాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, ఆంజనేయులు, మాస్టర్ ట్రైనర్లు కట్టెబోయిన శ్రీనివాసులు, వాసికర్ల రమేష్, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**డిండి, జూన్19,(ప్రజాజ్యోతి):**

వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు సకాలంలో సాగునీరు అందించాలనే లక్ష్యంతో డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. సాగునీటి విడుదలతో డిండి మండల పరిధిలోని వేలాది మంది రైతులకు ఊరట లభించనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వానాకాలం సాగు ప్రారంభ దశలోనే రైతులకు అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పంటల సాగుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.డిండి రిజర్వాయర్ నుంచి విడుదల చేసిన నీటితో డిండి మండల పరిధిలోని ఆయకట్టు ప్రాంతాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో వరి సాగు జరగనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి నీటి పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఎకరాకు సాగునీరు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.రైతుల అవసరాలకు అనుగుణంగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం అందించే



చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కష్టపడి చదివి విజేతలుగా ఎదగాలి

## - చెర్రీ ఫౌండేషన్ అధ్యక్షుడు చేరిపల్లి అశ్విన్

## శ్రీ సరస్వతి శిశు మందిర్లో 1500 నోటు పుస్తకాలను అందజేత



**మిర్యాలగూడ,జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులు ఇష్టంతో చదువుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని అవాంతరాలు ఎన్ని ఎదురైనా వాటిని ఇష్టంగా భరించి విజేతలుగా ఎదగాలని చెర్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు చెరిపల్లి అశ్విన్ తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలోచదువుకుంటున్న 200 మంది విద్యార్థులకు రూ. 80 వేలు విలువ చేసే 15 వందల నోటు పుస్తకాలను ఉచితంగా అందించి మాట్లాడారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఉన్నతమైన ఆశయాలు కల పౌరులుగా తీర్చిదిద్దే సరస్వతీ శిశు మందిరాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే గట్టుప్పల్. కంది పాఠశాలలకు సైతం సుమారు 4వేల నోటు పుస్తకాలను అందించామన్నారు. ప్రతి ఏడాది తమ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలతో పాటు సరస్వతి శిశు మందిరాలను సైతం అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు చేయూతనిస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చెర్రీ ఫౌండేషన్ సభ్యులు నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సకాలంలో చికిత్స అందించి క్యాన్సర్ రోగి ప్రాణాలను కాపాడిన మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ వైద్యబృందం

**మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

బ్లడ్ క్యాన్సర్ తో ప్రాణపాయ స్థితిలో ఉన్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన యువకుడికీ అత్యాధునిక వైద్య సేవలు అందించి ప్రాణదానం చేశారు మలక్ పేట్ యశోద వైద్య బృందం. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన సదస్సులో యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ

ఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా అనేది రక్త క్యాన్సర్‌లో ఒక రకం. ఇది ఎముక మజ్జలో (బోన్ మారో ) ప్రారంభమవుతుంది, అక్కడ కొత్త రక్తకణాలు తయారవుతాయి. ఈ వ్యాధిలో, ఎముకమజ్జలో అసాధారణమైన తెల్ల రక్తకణాలు వేగంగా పెరిగి, ఆరోగ్యకరమైన కణాలను అణచివేస్తాయి. దీని వల్ల శరీరం తగినంత ఎర్ర రక్తకణాలు (ఆక్సిజన్‌ను మోసే కణాలు), ప్లేట్‌లెట్లు (రక్తస్రావాన్ని ఆపే కణాలు), మరియు ఆరోగ్యకరమైన తెల్ల రక్తకణాలు (ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే కణాలు) తయారుచేయలేకపోతుంది. ఫలితంగా రోగి బలహీనత, పదేపదే జ్వరం, ఇన్ఫెక్షన్లు, రక్తస్రావం లేదా సులభంగా గాయాలు కావడం వంటి సమస్యలను ఎదుర్కొంటారన్నారు. ఇది చాలా వేగంగా కొన్ని రోజులు లేదా వారాల్లోనే ప్రాణాపాయకర స్థితికి చేరుతుంది. చికిత్స ఆలస్యం అయితే, ఈ అసాధారణ కణాలు రక్తం ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, నియంత్రించలేని రక్తస్రావం, లేదా అవయవ వైఫల్యం కలిగించవచ్చన్నారు. అందుకే వైద్యులు తక్షణ నిర్ధారణ మరియు దూకుడైన కీమోథెరపీని అత్యవసరంగా సూచిస్తారన్నారు.

మిర్యాలగూడకు చెందిన 34 సంవత్సరాల యువకుడిని, అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌కి తీసుకువచ్చారని,రెండు నెలలుగా ఆయనకు పదేపదే జ్వరం, దగ్గు, తీవ్రమైన బలహీనతలు కనిపించాయి. తరువాత పరిస్థితి మరింత క్లిష్టమై, తీవ్రమైన విరేచనాలతో

ఆసుపత్రికి చేరేసరికి ఆయన పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉంది. తినలేని స్థితి, తీవ్రమైన బలహీనత, రక్తస్రావంతో ప్రమాదకర పరిస్థితులలో రాగా యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లోని నిపుణులైన ఆంకాలజీ బృందం సకాలంలో స్పందించి కీలక నిర్ణయాలు తీసుకుంది. రోగిని ద్రవాలు, యాంటీబయోటిక్స్, రక్త మార్పిడి ద్వారా స్థిరపరిచిన తర్వాత, క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి ఇండక్షన్ కీమోథెరపీ ప్రారంభించారు. సకాలంలో చేసిన ఈ చర్యల వల్ల రోగి పరిస్థితి మరింత దిగజారకుండా నివారించగలిగారన్నారు. ఫెబ్రైల్ న్యూట్రోపీనియా, థ్రాంబోసైటోపీనియా వంటి క్లిష్టతలు ఉన్నప్పటికీ, వైద్యుల నిరంతర పర్యవేక్షణ వల్ల ఇన్ఫెక్షన్లునియంత్రించబడ్డాయన్నారు.ఈ కేసు ద్వారా యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఆంకాలజీ సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందం ఏ ఎం ఎల్ వంటి క్లిష్టమైన కేసులను కూడా విజయవంతంగా నిర్వహించగల సామర్థ్యం యశోదా ఆసుపత్రులకు ఉందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర,ఎ. వాసుకిరణ్ రెడ్డి లు ఉన్నారు.




# హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కవచం : ఎమ్మెల్యే బాలు నాయక్



**మల్లేపల్లి, జూన్ 19,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండలం గుర్రపుతండ గ్రామ పంచాయతీ పరిధిలో రామావత్ పుల్లి-బిచ్చు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశ వేడుకలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన నూతన గృహంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు.అనంతరం మండలంలోని కేశ్య తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ రామావత్ శ్రీరాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలు కావడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు

# ఓటరు జాబితా సవరణలో కీలక ఘట్టం



**గరిడేపల్లి,జూన్ 19(ప్రజా జ్యోతి):**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (సర్-2026) ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమని,ఓటరు జాబితా ఖచ్చితత్వం ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని హుజూర్‌నగర్ ఆర్డీవో,ఎన్నికల నమోదు అధికారి శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం సూర్యపేట జిల్లా గరిడేపల్లి రైతు వేదికలో బి ఎల్ఓలు,బిఎల్ఎ లకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా,అనర్హుల పేర్లు తొలగించేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పనిచేయాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు,పేర్ల సవరణ,మరణించిన వారి వివరాల తొలగింపు వంటి అంశాల్లో బిఎల్ఓ,బిఎల్ఏ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకత,నిష్పాక్షికతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించడం సర్-2026 ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే బాలు నాయక్

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత : ఎమ్మెల్యే

**డిండి, జూన్ 19,(ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా డిండి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. .డిండి



సర్కిల్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో పోలీస్ శాఖ కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంచడంలో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి సర్కిల్ పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉరుమడ్ల గ్రామంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం

నల్గొండ జులై 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయా హాస్పిటల్ డాక్టర్స్ పర్యవేక్షణలో చిట్యాల మండలం, ఉరుమడ్ల గ్రామంలో, తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో నేడు ఉదయం 09.00 గంటలకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, తదితరులు, పాల్గొననున్నారు.






# నల్లగొండ టూ టౌన్ ఎస్సై గా సైదాబాబు బాధ్యతల స్వీకరణ..

## పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షణకు కృషీ చేస్తా..

## రౌడీ షీటర్ల కదలికలపై 24 గంటల పాటు పర్యవేక్షణ కొనసాగిస్తా..

## టూ టౌన్ ఎస్సై డి.సైదా బాబు

**నల్గొండ టౌన్ జూన్ 19,(ప్రజా జ్యోతి ):** నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై డి.సైదాబాలు బదిలీ అయ్యారు. నల్లగొండ టూ టౌన్ ఎస్సై గా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. రూరల్ ఎస్సై గా శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు ఎస్సై లు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, డీఎస్పీ కె.శివరాంరెడ్డిను, మరియు టూ టౌన్ సి ఐ రాఘవరావు లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. సైదాబాబు రూరల్ ఎస్సై గా పనిచేసిన రెండున్నరేండ్ల కాలంలో మండలంలో గంజాయి విక్రయాలు, పేకాల స్థావరాలు, అసాంఘీక కార్యక్రమాలు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ బియ్యంపై ఉక్కుపాదం మోపారు. రౌడీ షీటర్లు, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలను చైతన్యం చేశారు. టూ టౌన్ ఎస్ఐగా బాధ్యతల స్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షణకు కృషీ చేస్తానని, రౌడీ షీటర్ల కదలికలపై 24 గంటల పాటు పర్యవేక్షణ కొనసాగనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై పీడీ యాక్ట్ సహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉంటుందని పేర్కొన్నారు.



# కందుల దివ్య ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**చండూరు,జూన్,19(ప్రజా జ్యోతి)**

:మార్చి 2026 పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించిన గాంధీజీ స్కూల్ విద్యార్థిని కందుల దివ్య ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశంసా పత్రం అందించి, అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన కందుల దివ్య జి.యడవల్లి గ్రామం నుండి ప్రతిరోజు చండూరు రావడానికి ఇబ్బంది పడి, చండూరులోని షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ వారి బాలికల వసతి గృహంలో సీటును పొంది అక్కడే ఉంటూ గాంధీజీ పాఠశాలలో చదువుకుంది. ఈ సంవత్సరం మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 579 మార్కులతో ఉత్తమ ఫలితాన్ని సాధించింది. బాలికల వసతి గృహంలో ఉంటూ నల్లగొండ జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినందుకు



గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నాడు లాల్ బహదూర్ స్టేడియం నందు ప్రశంసా పత్రం అందుకుందని గాంధీజీ విద్యాసంస్థల ఛైర్మన్, చండూరు మున్సిపాలిటీ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ రమ్యశ్రీ తెలిపారు. కందుల దివ్య ను అతని తల్లిదండ్రులను తోటి స్నేహితులు, ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో దివ్య ఉన్నత స్థానంలో ఉండాలని ఆశించారు.

# వ్యక్తి అదృశ్యం

**మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం, యాద్గర్ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ కరిష్మా తన భర్త మహమ్మద్ మాజీద్ కనిపించకుండా పోయాడని శుక్రవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, ఖానాపురం కు చెందిన వెటర్నరీ ఆఫీస్ సబర్డినెంట్ గా పనిచేస్తున్న మహమ్మద్ మాజీద్ అత్తవారి ఊరైన యాద్గారిపల్లికి 20 రోజుల క్రితం వచ్చాడు. కాగా ఈనెల 16న, ఇంటి నుండి వెల్లిన మాజీద్ తిరిగి ఇంటికి రాకపోవడం తో బంధువుల ఇళ్ళ లో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని తెలిపారు. భారీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ లక్ష్మయ్య కోరారు.



## మండల ప్రజలకు అందుబాటులో హోమ్ లోన్స్..

**నూతనకల్... జూన్ 19 (ప్రజా జ్యోతి):**

హోమ్ లోన్స్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని బ్రాంచ్ ఏరియా మేనేజర్ ఉపేందర్ రావు పేర్కొన్నారు.. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆప్టస్ హోమ్ లోన్స్ నూతన బ్రాంచ్ ను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామంలో గల ప్రజలకు అందుబాటులో ఉండేలా నూతనకల్ మండల కేంద్రంలో హోమ్ లోన్ బ్రాంచ్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.. అనంతరం నూతనకల్ బ్రాంచ్ మేనేజర్ సలిగంటి నాగరాజు మాట్లాడుతూ.. హోమ్ లోన్స్ మీ ముందు అందుబాటులో ఉన్నందున వివిధ గ్రామంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.. వినియోగదారులకు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా హోమ్ లోన్స్ తీసుకునే సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# వ్యక్తిగత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగినవని



నాంపల్లి, జూన్,19(ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ని ఉద్దేశించి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగినవని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు రాజకీయ అంశాలు మరియు ప్రజా సమస్యలపై విమర్శలు చేసుకోవడం సహజమేనని, అయితే వ్యక్తుల శారీరక రూపాన్ని లేదా వ్యక్తిగత అంశాలను ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్‌వర్క్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది పేద,అణగారిన వర్గాల విద్యార్థులకు విద్య,వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ శిక్షణ అందించి సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందించారని ఆకులపల్లి నరేష్ గుర్తు చేశారు.ఆయన సేవలను గుర్తించి గౌరవించాల్సిన సమయంలో వ్యక్తిగతంగా దురుద్దేశంతో కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.సీఎం చేసిన వ్యాఖ్యలు స్వేరో నెట్‌వర్క్‌కు చెందిన విద్యార్థులు,యువత మరియు సామాజిక న్యాయాన్ని విశ్వసించే అనేక మంది మనోభావాలను దెబ్బతీశాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కు స్వేరో కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆకులపల్లి నరేష్ డిమాండ్ చేశారు.

# రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

**– పిల్లాయిపెల్లి కాల్వ పూడికతీతకు నిధులు.. కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ ప్రదీప్**

చౌటుప్పల్, జూన్ 19 ( ప్రజా జ్యోతి ) స్వాములవారి లింగోటం గ్రామ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పిల్లాయిపెల్లి కాల్వ పూడికతీత పనులకు అవసరమైన నిధులు అందించారని గ్రామ సర్పంచ్ బీమిడి ప్రదీప్ తెలిపారు. గ్రామ రైతుల ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇన్‌చార్జి పబ్బు రాజు గౌడ్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో కాల్వ పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని, దీంతో కాల్వలో నీటి ప్రవాహం మెరుగుపడి పరిసర ప్రాంత రైతులకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని చెప్పారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సమస్య పరిష్కారానికి కృషి చేసిన పబ్బు రాజు గౌడ్‌కు గ్రామ రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



# ఈనెల 22 నుండి 26 వరకు జిల్లాలో మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాలు

**జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్**

నల్గొండ జులై 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఈనెల 22 నుండి 26 వరకు జిల్లాలో పెద్ద ఎత్తున మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలను నివారించడంలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు 26న నషా ముక్త్ భారత్ కింద అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా 22 నుండి 26 వరకు జిల్లాలో అనేక కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. 22న విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు, 23 24న విద్యార్థులకు వివిధ రకాల పోటీల నిర్వహణ, 25, 26న గ్రామస్థాయిలో పోలీసు ఇతర శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 26న 2కె రన్ ను నిర్వహించనున్నట్లు చెప్పారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవం లో ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో మత్తుపదార్థాల నివారణలో భాగంగా పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులు మత్తుమందుల బారిన పడకుండా అన్ని పాఠశాల, కళాశాల కమిటీలు చురుకుగా పనిచేయాలని, ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లయితే తమ దృష్టికి తేవాలని కోరారు. అలాగే విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో పాన్, గుట్కా తదితర షాపులు లేకుండా లేకుండా వాటి వివరాలు సమర్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యల నివారణలో భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలలతోపాటు, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. అలాగే విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డట్టయితే వారిని గుర్తించి తక్షణమే సమాచారం ఇచ్చి డి అడిక్షన్ సెంటర్ కు పంపించాలన్నారు. పాఠశాలలకు విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్, గుట్కా షాపులు లేకుండా చూడాలన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేపట్టిన మాదకద్రవ్య పునరావాస కేంద్రం పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలు

ఇతర ప్రాంతాల నుండి రవాణా కాకుండా తనిఖీలు కట్టుదిట్టంచేయాలని ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవం పై అవగాహన కై రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఎస్పీ ఇతర అధికారులు ఆవిష్కరించారు.




# రహదారుల కు ఇరువైపులా ఉండే చెట్ల కొమ్మలు, ముళ్లపొదల వల్ల ప్రమాదాలు సంభవించకుండా వాటిని తొలగించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ జులై 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని రహదారుల కు ఇరువైపులా ఉండే చెట్ల కొమ్మలు, ముళ్లపొదల వల్ల ప్రమాదాలు సంభవించకుండా వాటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీలో ఆయన మాట్లాడుతూ రహదారుల పక్కన ఉండే చెట్ల కొమ్మలు రహదారుల పైకి రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని చెట్ల కొమ్మలను తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లో చెట్లు కోట్టవద్దని చెప్పారు. అలాగే ఎక్కడ రహదారులు కోతకు గురి కాకూడదని, ప్రత్యేకించి గ్రామాలకు అనుసంధానంగా ఉండే రహదారులు ఎక్కడ కోతకు గురి కావడానికి వీలులేదని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రం నుండి దేవరకొండ వెళ్లే రహదారిపై కనగల్ నుండి దేవరకొండ వరకు అనేక గుంతలు ఉన్నాయని, వాటిని చదును చేయాలని ఆదేశించారు. ఇసుక వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక, ముందు తప్పనిసరిగా రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని, అలాగే పేర్లు సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిశ్రమలు ఉండే చోట రాంగ్ రూట్లో




కార్మికులు రహదారిని దాటి ప్రమాదాలకు గురికాకుండా సంబంధిత పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంతో పాటు, జిల్లాలోని 65వ జాతీయ రహదారి, ఇతర రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్లు, వాటిని నివారించేందుకు తీసుకునే చర్యలు, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పరిశ్రమల వద్ద, ముఖ్యంగా చిట్యాల వద్ద రాంగ్ రూట్లో కార్మికులు రోడ్డు దాటడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు తప్పనిసరిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ అండ్ బిఈఈ ఈ శ్రీధర్ రెడ్డి, సంబంధిత అధికారులు సమావేశానికి హాజరయ్యారు.



# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

## ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్

**పెన్ పహాడ్, జూన్ 19 (ప్రజా జ్యోతి):**

పాఠశాలల్లో వస్తువులు, పాఠ్యపుస్తకాలు,యూనిఫారాల పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు చేస్తున్న అదనపు వసూళ్ల దోపిడీని అరికట్టాలని రాష్ట్ర విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆయన అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, తల్లిదండ్రులపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ నియమ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లాలో ఎక్కడైనా సరే అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను వేధింపులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి సేన పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

# 2001 -02 పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

## మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 సీసీ కెమెరాలు ఏర్పాటు

## సీసీ కెమెరాలు ప్రారంభించిన సర్పంచ్,అధికారులు,పోలీస్ శాఖ




**మునుగోడు, జూన్,19,( ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల సౌకర్యార్థం 2001 - 2002 పూర్వ విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకంగా 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. హెడ్మాస్టర్ బాల ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ విజయభాస్కర్,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, ఎంఈవో మల్లేశం, ఏఎస్సై హబివుద్దీన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి లతో కలిసి 2001 - 02 పూర్వ విద్యార్థులు,పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు ప్రారంభించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల సెక్యూరిటీ అన్నారు. చదువుకున్న పాఠశాలలో పాఠశాల అభివృద్ధికై మేమున్నామంటూ 2001 ,2002 సంవత్సరం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం, పాఠశాల సౌకర్యార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినదనీయం అన్నారు. ఈ పూర్వ విద్యార్థులు పాఠశాలకు అభివృద్ధికి పునాదిగా అయ్యి పలువురు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు..పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మన ఊరు మనబడి మనం చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే మేము ముందడుగు వేశామన్నారు. పాఠశాల అభివృద్ధికి మేము మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా 2001 - 02 సంవత్సర పూర్వ విద్యార్థులను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు..ఉపాధ్యాయులు కునూరెడ్డి సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి,మహిళ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు,భవిత పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,గాలి సైదులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : జెడ్పి సీఈవో



**చౌటుప్పల్, జూన్ 19 ( ప్రజా జ్యోతి )**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి అధికారులకు సూచించారు. శుక్రవారం తూప్రాన్‌పేటలో నిర్వహించిన 'ఫ్రైడే-- డ్రై డే' కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించి మొక్కలు నాటారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వసతి, ఆహారం, తాగునీరు, విద్యా సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బంగారు విజయకుమార్, సర్పంచి బక్కతట్ల రాధిక శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పెన్ పహాడ్, జూన్ 19 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నగాని రాంబాబు గౌడ్ సంయుక్తంగా ఆధ్వర్యం వహించి, కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

# స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**హాలియా,జూన్19(ప్రజా జ్యోతి)**

స్వర్ణకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ హాలియా పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం స్వర్ణకారులు న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్వర్ణకారుల సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని తాహాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సంఘం నాయకులు మాట్లాడుతూ స్వర్ణకారులను వేధిస్తున్న జీవో నెంబర్ 272 తక్షణమే సవరించాలని దొంగ బంగారం పేరుతో జరుగుతున్న ఇబ్బందుల నుండి స్వర్ణకారులను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు పెద్ద ఎత్తున జ్యూవెలరీ షాపులను నెలకొల్పుతూ మోసపూరిత ప్రకటనలతో సామాన్య స్వర్ణకారుల పొట్ట కొడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకారులకు రూ.5000 ల వృద్ధాప్య జీవన భృతి పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కటకం మురళి చారి,సెక్రటరీ వల్లెం ప్రశాంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బ్రహ్మాచారి,ముఖ్య సలహాదారు రేపాల వెంకన్న,శ్రీరామదాసు వీరాచారి,తాడూరి సత్యనారాయణ,గొట్టిముక్కల నరేష్ చారి,సుబ్రహ్మణ్యం,కన్నె కంటి వెంకటాచారి,రామాచారి,శశి కుమార్,జానీ,దిలీప్,అఖిల్,పైసా వలి,తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన..

**నూతనకల్ ...జూన్ 19 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోనీ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం



ఎంపీడీఓ సునీత ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ చరణ్ నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది,వాటి కాట్ల ద్వారా మలేరియా, ఫైలేరియా,మెదడు వాపు డెంగ్యూ,చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు.అలాగే వర్షాకాలంలో తాగునీరు కలుషితం కావడం,కలుషితమైన ఆహార పదార్థాలు,ఈగలు వాలిన ఆహారాన్ని తీసుకోవడం వలన టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని సూచించారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని,వేడి వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని,తాగునీటిని తప్పనిసరిగా కాచి వడబోసి వినియోగించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహించి,సంబంధిత క్లోరినేషన్ లాగ్ బుక్ ను నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య గొప్పదనం చాటిన ప్రియాంక

**– ప్రైవేట్ నుంచి సర్కారు బడికి పిల్లల మార్పు**

చౌటుప్పల్, జూన్ 19 ( ప్రజా జ్యోతి ): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనే నమ్మకంతో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల చైర్‌పర్సన్ గట్టు ప్రియాంక తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు మార్చి ఆదర్శంగా నిలిచారు.

శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ప్రవేశం కల్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మెరుగైన బోధన, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని కోరారు. గట్టు ప్రియాంక నిర్ణయాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇది మంచి సందేశమని పేర్కొన్నారు.



# స్వచ్ఛంద సేవలతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

**పెన్‌పహాడ్, జూన్ 19 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాల్లో పెన్‌పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామానికి చెందిన యువనేత, ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ అధినేత ఎడవెల్లి అఖిల్ రెడ్డి పేరు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. తన సేవా కార్యక్రమాలతోనే కాకుండా, పార్టీ పట్ల ఉన్న అంకితభావంతో అధిష్టానం పెద్దల దృష్టిని ఆకర్షిస్తూ జిల్లా రాజకీయాల్లో సానుకూల చర్చకు తెరలేపారు. అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకున్న సమన్వయ శైలి

ఇటీవలి కాలంలో సూర్యాపేట కాంగ్రెస్‌లో ఎన్నడూ లేని విధంగా, ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మరియు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలను పొట్లపహాడ్ వేదికగా ఒకే తాటిపైకి తీసుకువచ్చిన ఘనత అఖిల్ రెడ్డికే దక్కింది. కాంగ్రెస్‌లో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని, అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి, గ్రామ ప్రగతికి కట్టుబడి ఉన్నామని ఇద్దరు అగ్రనేతల చేత చెప్పించడంతో అధిష్టానం సైతం అఖిల్ రెడ్డి సమర్థతను, పనితీరును సానుకూలంగా గమనించినట్లు సమాచారం. ఈ పరిణామంతో నియోజకవర్గ స్థాయి అగ్రనాయకత్వం చూపు ఇప్పుడు అఖిల్ రెడ్డి వైపు పడింది.

పొట్లపహాడ్ గ్రామంలో దాదాపు రెండు దశాబ్దాల కాలం తర్వాత, ఇటీవల జరిగిన స్థానిక పరిణామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడటం వెనుక అఖిల్ రెడ్డి వ్యూహాత్మక శ్రమ, నాయకత్వ పటిమ స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపుతూ, అన్నీ తానై నడిపించిన అఖిల్ రెడ్డిని గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు ఒక సమర్థవంతమైన నాయకుడిగా గుర్తిస్తున్నారు.నాయకత్వ బాధ్యతలపై పెరిగిన మద్దతుపార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, సొంత నిధులతో ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సేవ చేస్తున్న అఖిల్ రెడ్డికి పొట్లపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ బాధ్యతలను అప్పగించాలని స్థానిక కార్యకర్తలు,



నాయకులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అఖిల్ రెడ్డి లాంటి నిబద్ధత గల యువ నాయకుడికి అధికారికంగా బాధ్యతలు అప్పగిస్తే గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదని, భవిష్యత్తులో పార్టీ మరింత పటిష్టంగా మారుతుందని అధిష్టానానికి స్థానిక శ్రేణులు సంకేతాలు పంపుతున్నాయి. చారిత్రాత్మక విజయాలకు కారణమైన అఖిల్ రెడ్డికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు గట్టి నమ్మకంతో ఉన్నాయి.

# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం

**నిడమానూరు, జూన్ 19(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార పాత్ర గణనయమైందని సాధించిన తెలంగాణలో స్వర్ణకారుల బతుకులు బాగుపడతాయని అనుకున్నాం. కానీ పెట్టుబడులతో కార్పొరేట్ జ్యువెలరీ షాపులు మోసపూరిత ప్రకటనలు చేస్తూ స్వర్ణకాలను వృత్తిని దెబ్బతీస్తున్నారు . మా వినతులు మన్నించి స్వర్ణకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు మాట్లాడుతూ స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే జీవో నెంబర్ 272 ను సవరణ చేసి ప్రతిష్టంగా అమలుపరిచి



స్వర్ణకారులకు దొంగ బంగారం రికవరీ నుండి కాపాడాలని 50 ఏళు దాటిన స్వర్ణకార వృత్తి దారులకు గీత నేత కార్మికులకు ఇస్తున్నట్టుగా మా స్వర్ణకారులు వృత్తిదారులకు కూడా రూ. 5వేల ఫించను ఇవ్వాలని గవర్నమెంట్ ని కోరుతు తహశీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు.

## త్రిపురారం ఎంఈఓ రవి నాయక్.

**త్రిపురారం జూన్ 19( ప్రజా జ్యోతి )**

త్రిపురారం మండల కేంద్రంలోని ఎం ఆర్ సి వనర కేంద్రంలో ఎంఈఓ రమావత్ రవి నాయక్ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ఫీజులను తరగతి వారీగా బోర్డుపై ప్రదర్శించాలని, జీవో నెం 01 ప్రకారం పాఠశాలలు నిర్వహించాలని సూచించారు. ఒక్కొక్క తరగతి గదిలో 30 నుంచి 40 విద్యార్థులు ఉండాలని అదేవిధంగా స్కూల్ బస్సులకు ఫిట్నెస్, డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి అన్నారు. ఫీజుల కోసం విద్యార్థులను వేధించడం సరికాదు శారీరక దండన నిషేధమని విద్యార్థులకు సురక్షిత వాతావరణంలో తరగతులను నిర్వహించాలని కోరారు.



# భర్త ఆచూకీ కోసం భార్య తపన

### 37 రోజులుగా దొరకని మహేష్ జాడ!

### మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నెల దాటినా స్పందన కరవు

### ఆర్థిక, భూ వివాదాలే కారణమా?

### సాంకేతిక ఆధారాలతో గాలిస్తున్నామన్న ఎస్ఐ రాంబాబు

**మర్రిగూడ, జూన్ 19 (ప్రజాజ్యోతి):**

అదృశ్యమైన తన భర్త ఆచూకీని గుర్తించి, తనకు న్యాయం చేయాలంటూ ఓ అభాగ్యురాలు కన్నీరుమున్నీరవుతోంది. పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేకపోవడంతో, గత 37 రోజులుగా ఆమె ఆవేదనతో ఎదురుచూస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం సరికొండ గ్రామానికి చెందిన పడకంటి మహేష్ గౌడ్ (28) అనారోగ్య కారణాల రీత్యా, తన భార్య శివలీలతో కలిసి నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో ఉన్న తన మామ పందుల యాదయ్య ఇంటికి వచ్చారు.గత నెల మే 12వ తేదీన మహేష్ గౌడ్ తన బైక్ ఞూ 29 దీఖ 2784 పై పని ఉందంటూ బయటకు వెళ్లారు. అయితే, ఆయన తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే వదిలి వెళ్లినట్లు భార్య శివలీల పేర్కొన్నారు. ఆ తర్వాత స్థానిక చౌరస్తాలో బైక్‌ను సైతం వదిలిపెట్టి ఆయన ఎటో వెళ్లిపోయినట్లు దర్యాప్తులో తేలింది. రాత్రి వరకు భర్త ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన శివలీల, మరుసటి రోజు మే 13, 2026 మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో



ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా పోలీసుల నుంచి సరైన సమాధానం రావడం లేదని,ఉన్నతాధికారులు స్పందించి నా భర్తను సురక్షితంగా నా చెంతకు చేర్చాలని బాధితుడి భార్య పడకంటి శివలీల తెలిపారు.

## త్వరలోనే కేసును ఛేదిస్తాం:ఎస్ఐ రాంబాబు వివరణ

మహేష్ గౌడ్ అదృశ్యం కేసుపై మర్రిగూడ ఎస్ఐ రాంబాబు గురువారం స్పందించారు. ఈ మిస్సింగ్ కేసును ఛేదించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని కోణాల్లో ముమ్మరంగా దర్యాప్తు చేస్తోందని ఆయన తెలిపారు.బాధితుడి కుటుంబానికి సంబంధించిన భూమి వ్యవహారాలు లేదా ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ జరుపుతున్నామని,భూమికి సంబంధించిన ఒక సమస్య కారణంగానే మహేష్ మనస్తాపానికి గురై ఇల్లు వదిలి వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం ఉందని ఆయన తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో కేసును నిరంతరం ట్రేస్ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మహేష్ గౌడ్ కొన్ని నిర్దిష్ట ప్రాంతాలలో తిరుగుతున్నట్లు స్పష్టమైన ఆధారాలు, ఆనవాళ్లు లభించాయని ఎస్ఐ వెల్లడించారు.త్వరలోనే ఈ మిస్సింగ్ కేసును పూర్తిగా ఛేదించి, మహేష్ గౌడ్‌ను సురక్షితంగా తీసుకొచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఎస్ఐ రాంబాబు భరోసా ఇచ్చారు. ఈ కేసు విషయంలో ప్రజలకు ఏ చిన్న సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# గూడు చెదిరే.... కన్నీరు మిగిలి






నిడమనూరు,జూన్ 19(ప్రజాజ్యోతి): వారిది రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. కూలీ పనులు చేస్తూ పూరి గుడిసెలో జీవనం గడుపుతున్నారు. గుడిసె వర్షాకాలంలో పూర్తిగా కురుస్తుండటంతో.. పక్కనే ఓ నూతన ఇల్లు నిర్మించుకుందామని సిద్ధమవుతున్నారు. అందుకు తల్లి, కొడుకు వేర్వేరుగా దాదాపు రూ.5 లక్షలు అప్పు తెచ్చారు. గుడిసెలోనే బీరువా లేకపోవడంతో డబ్బాల్లో దాచుకున్నారు. అలాంటి వారిపై కాలం కన్నెర్ర చేసింది. విద్యుదాఘాతంతో ఈగుడిసె మొత్తాన్ని కాల్చి బూడిద చేసింది. దాచుకున్న డబ్బులు, దుస్తులు, దుప్పట్లు, వంట సామగ్రి ఇలా మొత్తం అగ్నికి ఆహుతవ్వడంతో కుటుంబం రోడ్డున పడింది. ఈ ఘటనలో బాధితులు నిడమనూరు మండలం బంటువారి గూడెం గ్రామానికి చెందిన కటికర్ల తిరుపతమ్మ, ఆమె కుమారుడు శంకర్ అతనికి భార్య లక్ష్మి..వారికి ముగ్గురు చిన్న పిల్లలున్నారు. ఆ గుడిసెలోనే తిరుపతమ్మ ఓ గదిలో ఉంటుండగా.. ఆమె కుమారుడి కుటుంబం మరో గదిలో నివసిస్తున్నారు. కాగా ఆదివారం సాయంత్రం విద్యుదాఘాతం జరిగి ఇంట్లో మంటలు చేలరేగి కొద్ది నిమిషాల్లోనే ఇల్లు మొత్తం వ్యాపించాయి. తిరుపతమ్మ పనికి వెళ్లి ఇంటికి తిరిగొచ్చే సమయానికి మంటలు చూసి ఇంట్లో నిద్రిస్తున్న కోడలు, పిల్లలను బయటకు తీసుకొచ్చింది. నీరు తీసుకొచ్చి మంటలు ఆర్పే లోపే మంటల్లో ఇల్లు మొత్తం కాలిపోయింది. వారు గత నాలుగు రోజులుగా ఆరు బయటే నివసిస్తున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేదని, తినడానికి తిండి, వేసుకోవడానికి దస్తులు లేకుండా చిన్న పిల్లలతో సహా రోడ్డున పడ్డామని వారు కన్నీళ్లతో సమాధానం చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

సందర్భంగా నిడమనూరు మండలం బంటువారిగూడెం గ్రామంలోని కట్టికర్ల తిరుపతమ్మ గారి కుటుంబాన్ని పరామర్శించి , దగ్ధమైన గుడిసెను సందర్శించి తక్షణ సహాయం క్రింద రూ.25వేలు అందజేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి . అదేవిధంగా తక్షణమే స్పెషల్ కోట నుంచి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు. దానితోపాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని ఇమ్మిడేఏట??ౖ ళ ఇప్పివ్వమని ఎమ్మార్వో కి సూచించారు. అదే విధంగా హకుటుంబానికి మరియు బంటువారిగూడెం గ్రామానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎడవెల్లి వల్లభ రెడ్డి , నిడమనూరు గే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం , నందికొండ మట్టారెడ్డి , గ్రామ సర్పంచ్ గుండెబోయిన పూజ రాజు , శివ మార్ ,నర్సింగ్ విజయకుమార్ , మెరుగు శ్రీనివాస్ గుండెబోయిన శివ మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, బంటువారిగూడెం కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబెర్స్ మ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో బాలుడి మృతి

**నిడమానూరు,జూన్ 19(ప్రజాజ్యోతి):**



నిడమానూరు మండలంలోని రాజన్నగూడెంలో గురువారం సాయంత్రం విద్యుదాఘాతంతో రాము (17) మృతి చెందాడు. నిడమానూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాము ప్రీకాస్ట్ వాల్ బ్రిక్స్ గోడ నిర్మాణంలో భాగంగా కటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి



దర్యాప్తు చేస్తున్నారు.

